**విశ్వహిందూ పరిషత్ - ఆంధ్రప్రదేశ్ పశ్చిమ**
**ప్రాంతవర్షారంభ సమావేశము. 2011 జూలై 9,10**
**బృందావన్ గార్డెన్స్, అప్పన్నపల్లి, పాలమూరు.**

## 1వ తీర్మానము

## మతతత్వ, లక్షిత హింసా నివారణ బిల్లు - 2011
### 21వ శతాబ్ది - నల్లచట్టము.

సోనియా అధ్యక్షులుగా ఉన్న జాతీయ భద్రతా సలహామండలి సూచన మేరకు, కేంద్రప్రభుత్వం అల్ప సంఖ్యాకుల ఓటు బ్యాంకును బలంగా తయారుచేసుకొనే లక్ష్యంతో "**మతతత్వ, లక్షిత హింసా నివారణ బిల్లు - 2011**" ను రూపొందించి రాబోయే పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్నది.

మతపరమైన హింసను అడ్డుకునే సాకుతో చేసిన ఈ చట్టం ద్వారా కాంగ్రేస్ కేంద్రప్రభుత్వం మతపర హింసను చేసే వారిని రక్షిస్తుంది. ఈ హింసకు బలయ్యే హిందూ సమాజాన్ని, ఈ హింసకు విరుద్ధంగా మాట్లాడే హిందూ సంస్థలను అణగద్రొక్కుతుంది. ఈ చట్టం రాజ్యాంగ మూలభావాలకు విరుద్ధమే కాకుండా, రాష్ట్రప్రభుత్వ కార్యక్రమాలలో జోక్యం చేసుకుని దేశ సమైక్యతను, సమగ్రతను ధ్వంసం చేస్తుంది. ఈ చట్టం ద్వారా భారతీయ సమాజంలో అవిశ్వాసం, విద్వేషం, అంతరం అత్యధికంగా పెరుగుతుంది. ఈలోతును పూడ్చడం ఎవరికి సాధ్యంకాదు.

ఒక సమాంతర రాజ్యాంగేతర ప్రభుత్వం వలే పని చేస్తున్న జాతీయ భద్రతాసలహా మండలి ఎవరికి జవాబుదారి కాకుండానే సలహా ముసుగులో కేంద్ర ప్రభుత్వానికి ఆదేశం ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం దాస్య భావంతో మండలి ఆదేశాలను పాటించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది. ఈ చట్టాన్ని తయారు చేసిన డ్రాఫ్టు కమిటీ చరిత్రయే ఈ చట్టం ఉద్ధేశ్యాన్ని బయట పెడుతున్నది. మండలి సభ్యులు, సలహాకారులలో - హర్షమందేర్, అను ఆగా, తీస్తా సీతల్ వాడ్, ఫరాహ్ నఖ్వీ వంటి హిందూ విధ్వేషులు ఉన్నారు. సయ్యద్ షాహబుద్దీన్, జాన్ దయాళ్, శబనమ్ ఆశ్మి నియాఝ్ ఫారుఖీ వంటి ఘోర మతతత్వవాదులు మరియు భారత వ్యతిరేక శక్తుల హస్తమున్నది. వారి ద్వారా తయారు చేయబడిన దస్తావేజు వారి కర్తవ్యం, ఆలోచనలకు అనుగుణంగానే ఉన్నది.

ఏ సముదాయ రక్షణ సాకుతో ఈ చట్టం తీసుకొని రాబడుతుందో,వారందరినీ ఒక సమూహంగా ఈ చట్టం పేర్కొంది. ధార్మిక, భాషా, అల్పసంఖ్యాకులే కాకుండా దళిత మరియు వనవాసీ వర్గాలను ఈ సమూహంలో చేర్చింది. వివిధ భాషలు మాట్లాడే వారి మధ్య పొడసూపే సాధారణ గొడవలను కూడా అల్పసంఖ్యాకుల-బహుసంఖ్యాకుల వివాదాలుగా భావిస్తుంది. ఇలాంటి వివాదాలు ఏ రకమైన ఏ రకమైన సామాజిక వైమనస్యాలకు జన్మనిస్తాయో సులభంగా ఊహించవచ్చును. ఈ చట్టం హిందువులైన

దళితులను, వనవాసులను వేరుచేసి హిందూ సమాజాన్ని విభజించాలని కోరుతున్నది. కొన్ని వర్గాలలో అసంతుష్టి ఉన్నప్పటికీ, తాము హిందూ సమాజంలో భాగంగా ఉన్నప్పుడే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారి ప్రగాఢ విశ్వాసం. బహు సంఖ్యాకులు హింసకు పాల్పాడుతున్నారని, అల్పసంఖ్యాకులు హింసకు బలి అవుతున్నారని ఈ చట్టం భావిస్తున్నది. అయితే భారత దేశ చరిత్ర చెప్పే వాస్తవమేమిటంటే – హిందువులు ఎప్పుడుకూడా ఇతర మతస్థులను పీడించలేదు. వారికి రక్షణ కల్పించారు. హిందువులు ఎప్పుడు హింస చేయలేదు. అయితే హిందువులే ఎల్లప్పుడు హింసకు బలౌతూ వస్తున్నారు. హిందూ సమాజానికి తనను తాను రక్షించుకునే అధికారం కూడా ఇవ్వకూడదని ఈ ప్రభుత్వం భావిస్తున్నదా? సెక్యులరిజాన్ని సంరక్షించే సాకుతో "మతతత్వ హింసా నివారణ" బిల్లు ప్రవేశ పెట్టి, హిందువుల ప్రాథమిక హక్కులను కాలరాయాలని చూస్తున్నదా ? ఏ వర్గానికి చెందిన మహిళపై అయినా సరే, అత్యాచారం జరగడాన్ని ఏ సభ్యసమాజం కూడ సమర్థించదు. ఈ చట్టం – ఒక హైందవవేతర మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన నేరంగా పరిగణిస్తుంది. కాని, హిందూ మహిళ అత్యాచారానికి గురైనా అపరాధంగా భావించదు. అయినా మతతత్వ దాడులలో హిందూ మహిళల శీలంపై విధర్మీయుల దృష్టిపడుతుంది. అల్పసంఖ్యాకులు వ్యాపారంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ చట్టం అమలౌతుంది. ఒకవేళ ఎవరైన అల్పసంఖ్యాకులు, బహుసంఖ్యాక సమాజం యొక్క ఇళ్ళను కొనాలనుకున్నప్పుడు హిందువులు తిరస్కరిస్తే ఈ చ్టటం ప్రకారం హిందువు అపరాధిగా ప్రకటింపబడుతాడు. అల్పసంఖ్యాకులకు విరుద్ధంగా చేయబడే ప్రచారంకూడ అపరాధంగా భావించ బడుతుంది. బహుసంఖ్యాకుని మాటతో అల్పసంఖ్యాకునికి మానసిక బాధ కలిగిన అపరాధంగా భావించబడుతుంది. అల్పసంఖ్యాక వర్గ వ్యక్తి యొక్క తప్పుడు పనులకు వ్యతిరేకంగా మాట్లాడినా ఈ చట్టం నేరంగా పరిగణిస్తుంది. ఇప్పుడు అఫ్జల్ గురు ను ఉరితీయాలని డిమాండ్ చేయడం, బంగ్లాదేశ్ చొరబాటు దార్లను వెళ్లగొట్టాలని కోరడం, మతం మార్పిడిని నిరోధించాలని కోరడం కూడా అపరాధమే అవుతుంది. హిందూ ధర్మం, హిందూ దేవి–దేవతలు, హిందూ సంస్థలకు వ్యతిరేకంగా ఎవరు విషాన్ని వెళ్ళక్రక్కుతారో ప్రపంచంలోని మేధావులైన పౌరులందరికి తెలుసు. అన్ని మతతత్వ దాడులకు మూల కారణం హిందూ విరోధ సాహిత్యం, ఉపన్యాసాలే అని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడింది. గోద్రాలో 59 మంది రామభక్తుల సజీవ దహనానికి ప్రతిక్రియగా గుజరాత్ సంఘటనలు చోటుచేసుకున్నాయని ఎన్నో కమీషన్లు ఋజువు చేశాయి. అపరాధం చేసేవారిని అది సంరక్షించడం ప్రతి క్రియ చేసేవారిని దండించడం ఏ రకంగా చూసినా సముచితమైనిది కాదు. ఏ దుర్మార్గపు రాజు చరిత్రలోకూడా అపరాధులకు ఇంతటి అర్థరహిత సంరక్షణ ఇవ్వబడలేదు.

నిందితుడు ఎప్పటి వరకు నిరపరాధిగా భావింప బడుతాడో అప్పటి వరకు అతడు దోషిగా నిర్ధారింప బడడు అని భారత రాజ్యాంగం మూల భావన. కాని ఈ చట్టంలో నిందితుడు తననుతాను నిర్దోషిగా నిరూపించుకోవలసి ఉంటుంది. హిందువుకాని వ్యక్తి హిందువును జైలుకు పంపడం సులభమౌతుంది. హైందవేతరులు, హిందువులపై ఆరోపణ చేస్తే పోలీసు అధికారులు ఆ ఆరోపణనెదుర్కొంటున్న హిందువును జైలులో పెట్టడానికి పూర్తి ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే తనప్రగతి రిపోర్టును నిరతరం ఫిర్యాదు దారునికి పంపాలి. ఏ సంస్థకార్యకర్తపైనైనా సరే మతతత్వ తప్పు నిరూపించబడితే ఆ సంస్థనాయకునిపై కేసుపెట్టబడుతుంది. ఆ నాయకుని సదరు ఆరోపణకు బాధ్యునిగా

పరిగణిస్తుంది. ఇంతేకాదు, ఎవరైనా ప్రభుత్వ అధికారి, హింసను నిరోధించడంలో విఫలమైతే ఆ రాష్ట్ర సంబంధిత అధికారిని బాధ్యుని చేస్తుంది. సైన్యం, అర్ధసైన్యం, పోలీసులు, హింసను ఆపక పోయినట్లైతే సంస్థ ఉన్నతాధికారి బాధ్యుడు అవుతాడు. అన్ని విషయాలను గురించి చెప్పడం ఈ తీర్మానంలో సాధ్యంకాదు. ఈ బిల్లు ఒకవేళ పార్లమెంటులో ఆమోదం పొందినట్లైతే హిందువులు భారత్‌లో జీవించడం దుర్భరం అవుతుంది. దేశద్రోహులు, దేశద్రోహ శక్తులు విజృభించి భారత్‌ను, హిందూ సమాజాన్ని నాశనం చేసే కుట్రలకు కొదవుండదు. హిందూ సమాజం ఈ దాడులను అపడం అటుంచితే, వీరికి వ్యతిరేకంగా నోరుకూడా మెదపలేరు. హిందువు తననను తాను రక్షించుకోనట్లైతే మతం మార్పిడి కుట్రలు వేగం అందుకుంటాయి. ఇంతకంటే భయంకర స్థితి ఏమిటంటే సైన్యం, పోలీసు చట్టం అపరాధులను శిక్షించడానికి బదులుగా వీరిని సంరక్షిస్తుంది. రక్షణ వ్యవస్థ మతతత్వవాదుల చేతిలో కీలుబొమ్మై, దేశ భక్తహిందూ సంస్థలపై తప్పనిసరి చర్య తీసుకోవలసిన సంకటస్థితి ఏర్పడుతుంది.

భారత రాజ్యాంగం ప్రకారం పాలనా వ్యవస్థ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన విషయం. అయితే కేంద్రప్రభుత్వం కేవలం సలహా ఇవ్వవచ్చు. దీనితో భారత సమైక్య సౌధం సురక్షితంగా ఉంటుంది. కాని ఈ చట్టం ప్రవేశ పెట్టిన తర్వాత "మతతత్వ లక్షిత హింసా నివారణ" రాష్ట్రంలో అంతరంగిక ఉపద్రవంగా చూడబడుతుంది. వివిధ పార్టీలద్వారా పరిపాలన కొనసాగుతున్న రాష్ట్రాలలో, కేంద్రప్రభుత్వానికి ప్రత్యక్ష జోక్యం చేసుకొనే అధికారం లభిస్తుంది. అందువలన ఈ చట్టం భారత సమైక్యతను విధ్వంసం చేస్తుంది.

ఈ చట్టం యొక్క కొన్ని నిజాలను విశ్లేషణ చేసినపుడు దీని భయంకర చిత్రం మనముందుకు వస్తుంది. హిందువు హిందువు రూపంలో ఉండడమే కష్టమౌతుంది. దేశంలోని లభించే వనరులపై ముస్లింలకు మొదటి అధికారం ఉంటుంది అని మన్ మోహన్ సింగ్ గతంలోనే అన్నారు. ఈ చట్టం వారు మాట్లాడిన దానికి కొత్త సంస్కరణ. ఏ రాజకీయ విరోధినైనా ఈ చట్టం సాకుతో అణగద్రొక్కవచ్చును. నిరవధికంగా ఏ జైలులోనైనా వేయవచ్చును. విశ్వహిందూ పరిషత్ ఈ చట్టాన్ని "రోలట్ యాక్ట్" కంటే ఎక్కువ ప్రమాదకారిగా భావిస్తున్నది.

ప్రభుత్వం అల్ప సంఖ్యాక ఓటుబ్యాంకును బలంగా తయారు చేసుకొనే లక్ష్యంతో హిందూ సమాజాన్ని హిందూ సంస్థలను అణగద్రొక్కే కుటిల, అపవిత్ర కోరికను విడిచి పెట్టాలని విశ్వహిందూ పరిషత్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది. ఒకవేళ ప్రభుత్వం తప్పనిసరిగా ఈ చట్టాన్ని చేయాలని ప్రయత్నిస్తే హిందూ సమాజం దేశ వ్యాప్త ఉద్యమాన్ని చేస్తుంది. కేంద్రప్రభుత్వం యొక్క ఈ పైశాచిక చాట్టాన్ని అడ్డుకోవడానికి ఎలాంటి త్యాగాలకైనా సంసిద్ధం కావాలని, విశ్వహిందూ పరిషత్ భారత రాజనీతిజ్ఞులకు, మేధావి వర్గానికి, హిందూ సమాజానికి, పూజ్య సాధు – సంతులకు విజ్ఞప్తి చేస్తున్నది.

# 2 వ తీర్మానము

## విషయము: సాధు - సంతుల అవమానం సహించదు హిందుస్థానం

గోవు, గంగా, గీత, గాయత్రి, మఠ - మందిరం, తీర్థం మరియు సాధు-సంతుల మహోన్నత పరంపర పట్ల శతాబ్దాలనుండి భారతీయుల మనస్సులో ప్రగాఢశ్రద్ధ ఉంటుందని అందరికి తెలుసు. ఈ సాధు-సంతుల ద్వారానే హిందూ సమాజం సంసారిక జీవనంతోపాటు, ఆధ్యాత్మిక జీవనంలో కూడా శక్తిని సముపార్జిస్తూ వస్తున్నది. భారతీయ సంస్కృతియొక్క ఈ మానబిందువుల కారణంగానే అనేక ఎదురుదెబ్బలు తిన్నతర్వాతకూడా ఈ సనాతన భారతం తనదైన రూపంలో ఉన్నదున్నట్లుగా దర్శనమిస్తున్నది. ఈ మానబిందవులను ఎప్పటివరకు భారతీయ సమాజంనుండి నాశనంచేయలేమో, అప్పటివరకు, భారత్‌పై ఆదిపత్యం స్థాపించడం అసాధ్యమని తెలుసుకున్న విదేశీదురాక్రమణదారులు మఠ-మందిరాల, విధ్వంసం, గోహత్య, బలవంతపు మతమార్పిళ్ళవంటి దుర్మార్గాలు చేశారు.

ఈనాడు స్వతంత్ర భారతంలో సోనియా నేతృత్వంలోని విదేశీ కుట్రలు, అలాగే ఆమె ఆలోచనల ఆధారంగా కొనసాగుతున్న కేంధ్రప్రభుత్వం ధార్మిక విశ్వాసకేంద్రాలను, ధర్మాచార్యులను, మనసంస్కృతిని అపనిందపాలుచేయడానికి, సన్నద్ధమై ఉంది. ఈ ప్రభుత్వపరిపాలన కాలంలోనే, దేశమహోన్నత ధర్మాచార్యులైన కంచి శంకరాచార్యులపై అసత్యపు హత్యానిందమోపి నిర్భందించడం జరిగింది. ఒరిస్సాలో వనవాసులకు సేవ, విద్య, సంస్కారకేంద్రాలద్వార, మతమార్పిడిని నిరోధించి, చర్చియొక్క కుట్ర-కుతంత్రాలను బయటపెట్టినందుకు, లక్ష్మణానందస్వామీజీని చర్చి ప్రేరిత హంతకులు ఘోరంగా హత్యచేశారు. యుగయుగాలనుండి కోట్లాది హిందూ సమాజ విశ్వాసకేంద్రం రామేశ్వరం-రామసేతువును కూల్చడానికి కుట్రలు పన్నడం జరిగింది. శ్రీరాముడే జన్మించలేదని, అతని అవతారాన్నే తిరస్కరించే అఫిడవిట్‌ను కోర్టుకు సమర్పించి, హిందూ సమాజ విశ్వాసం, శ్రద్ధను హత్యచేసే దుష్కర్మచేసింది. అమర్‌నాథ్‌శ్రేయిన్ బోర్డు (పాలకమండలి) ఉపయోగ భూమిని, జాతీయ విద్రోహులను సంతోషపెట్టడానికి, తిరిగి స్వాధీనపరచుకొనే సాహసంచేసింది. ఇప్పుడు కాషాయ తీవ్రవాదాన్ని అంటగట్టి అసత్యపు నేరారోపణలతో సాధు-సంతులను, హిందూ సంస్థలను చిక్కుల్లో పెట్టడం, సంపూర్ణ హిందూ సమాజాన్ని సంత్‌పరంపరను కళంకితం మరియు అవమానించే ప్రయత్నం చేస్తున్నది.

నైతికత, శుభ్రత, పవిత్రత భారతీయ సంస్కృతికి ఆధార స్థంభాలని, విదేశీ యాత్రికులు మెగస్థనీస్ నుండి మొదలుకొని హ్యుయాన్‌త్సాంగ్, పాహియాన్ వరకు అంగీకరించారు. భారతీయ విద్యా విధానంవలన, నైతికత, సంస్కారం ఏర్పడుతుందని, మెకాలే కూడా ఒప్పుకున్నాడు. కానీ పరాధీన మానసికతగల ఈ నాటి కేంద్రప్రభుత్వం భారత చరిత్రలోనే అత్యంత నికృష్ట ప్రభుత్వంగా కనబడుతుంది.

దేశ ప్రథమ ప్రధానమంత్రి పరిపాలన పగ్గాలను తనచేతిలోకి తీసుకునే సమయంలో ఈ విధంగా సంకల్పంచేశారు. "ఎప్పటివరకు మనం ఒక్కొక్క కన్నీటి బొట్టును తుడవలేమో, అప్పటివరకు మనస్వప్నం పూర్తికాదు". కాని స్వతంత్రం వచ్చిన 60 సంవత్సరాల తర్వాత దృశ్యం ఇంకొకరకంగా -

ప్రతికంటిని కన్నీరుతో నింపడం జరుగుతుంది. ప్రజాప్రభుత్వం, మానవతా విలువలపై ఆధారపడి నడుస్తుంది. కానీ ఈనాటి, ప్రజాప్రభుత్వం మానవతా విలువలను దిగజారుస్తూ, గాలికి వదిలేస్తున్నది. గొప్ప గొప్ప మేధావులు దిగ్భ్రాంతి చెందే విధంగా అధికారంలో ఉన్న నాయకులు లక్షలాది కోట్లాది రూపాయల కుంభకోణాలలో చిక్కుకొని, ప్రపంచస్థాయిలో మనదేశ ప్రతిష్ఠను దిగజార్చుచున్నారు. సుమారు ప్రభుత్వంలో ఉన్న నాయకులందరూ అవినీతిలో కూరుకుపోయారు. బాబారాందేవ్, అన్నా హజారే వంటి వ్యక్తులద్వారా లేవనెత్తబడిన ఉద్యమాన్ని అవినీతి రాక్షసులు, అణగద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జూన్ 4న అవినీతికి వ్యతిరేకంగా, బాబా రాందేవ్ నేతృత్వంలో శాతియుతంగా నిరాహారదీక్ష చేస్తున్న వారిపై అర్ధరాత్రి భయంకరంగా దాడిచేసి మహిళలను అవమానించే, దుష్కృత్యం చేశారు. ప్రభుత్వంయొక్క ఈ అవమానకర, అప్రజాస్వామిక కృత్యంపై యావత్ హిందూజాతి, మరియు సంత్ సమాజం ఆక్రోశిస్తున్నది.

అందువలన ఈ అవినీతి, అత్యాచార, అధికార మదంతో మత్తెక్కిన ప్రభుత్వానికి, వ్యతిరేకంగా హిందూసమాజం సాధు-సంతులపై గౌరవం, భారత సంస్కృతి-సభ్యత, సదాచారం సంరక్షణకై లేచి నిలబడాలని, ప్రభుత్వ కుటిల కుతంత్రాలు, సాగనివ్వ వద్దని విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజానికి పిలుపు నిస్తున్నది.

## 3వ తీర్మానం

## బాబా అమర్‌నాథ్ యాత్రా నిర్వహణలో ప్రభుత్వ జోక్యం హిందువులకు సవాలు

జాతీయ సమైక్యతకు బలాన్నిచ్చే అమరనాథ్ యాత్ర పరంపరాగతంగా జ్యేష్ట పౌర్ణమి నుండి ప్రారంభమై శ్రావణ పౌర్ణమివరకు కొనసాగుతుంది. ఈ పవిత్ర యాత్రకాల వ్యవధి తిథి లేదా స్వరూపాన్ని నిర్ధారించే పని ప్రభుత్వంది కాదు. ఈ యాత్ర విషయంలో ప్రభుత్వం లేదా శ్రేయిన్ బోర్డుకు (పాలకమండలి) జోక్యంచేసుకునే అధికారంలేదు. ఏ విధంగా ముస్లింల పండుగలు, రమ్‌జాన్ రోజాలను నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి లేదో అదేవిధంగా హిందూ తీర్థయాత్రలు లేదా పండుగల విషయంలో కూడ ప్రభుత్వానికి జ్యోక్యం చేసుకొనే అధికారంలేదు. ప్రభుత్వానికి కేవలం యాత్రా వ్యవస్థచేసే బాధ్యత మాత్రం ఇవ్వబడింది. కాని యాత్రా స్వరూపంలో జోక్యం చేసుకునే అధికారంలేదు. గత సంవత్సరం శ్రేయిన్ బోర్డు యాత్రా కాలవ్యవధిని 5 రోజులు తగ్గించే దుస్సాహసం చేసింది. సమాజం వ్యతిరేకించినందు వలన శ్రేయిన్ బోర్డు ఈ సంవత్సరం 60 రోజుల యాత్రకు వాగ్దానం చేసింది. ఈ సంవత్సరం బోర్డు దీనిని 45 రోజులకు కుదించే నిర్ణయం తీసుకుంది. దీని వలన హిందూ సమాజ మనోభావం దెబ్బతిన్నది. సామాజిక సంస్థల ఆక్రోశాన్నిచూసి,అది ఉద్యమ రూపంలోకి పరివర్తనచెందడాన్ని చూసిన ప్రభుత్వం సమాజం కోరికను అంగీకరించింది. బోర్డు 29 జూన్ నుండి ప్రారంబిద్దామనుకున్న యాత్ర జేష్ఠ పౌర్ణమి, జూన్ 15 నుండే ప్రారంభించవలసి వచ్చింది. భవిష్యత్తులో యాత్ర కాలవ్యవధిని నిర్ణయించడానికి పూజ్య ధర్మాచార్యులతో ఒక సమితిని ఏర్పాటు చేసినందున శ్రేన్ బోర్డుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

బాబా అమర్‌నాథ్ యాత్ర వ్యవస్థకొరకు అమర్‌నాథ్ శ్రేయన్ బోర్డు నిర్మాణం జరిగింది. కాని దురదృష్టవశాత్తు దీని చరిత్ర వికృతంగా మారి పోయింది. దీనిలోని 55 మంది ఉన్నత ఉద్యోగులలో 32 మంది ముస్లింలు ఉన్నారు. బోర్డు అధ్యక్షుడు హైందవేతరుడు ఉండకూడదని నియమం ఉన్నప్పుడు దానిలో హైందవేతర ఉద్యోగులను ఏ విధంగా నియమిస్తారు. ముస్లిం లేదా క్రైస్తవ యాత్రలలో మరియు పండుగల ఏర్పాట్ల సమితులలో వారు ఏ హిందువునైనా ఉద్యోగిగా అంగీకరిస్తారా? మాన్య గవర్నర్ వెంటనే ముస్లిం ఉద్యోగులను తొలగించి ఆ స్థానాలలో హిందువులను నియుక్తి చేయాలని. విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నది. 2008 ఉద్యమ సమయంలోని నిర్ణయానుసారము శ్రేయన్ బోర్డులో ఇద్దరు సభ్యులను బాబా అమర్‌నాథ్ న్యాస్ సమ్మతితో నియుక్తి చేయాలి. ఆశ్చర్యమేమంటే ఈ స్థానాలు ఇప్పటి వరకు ఖాళీగా ఉన్నాయి. మాన్యశ్రీ గవర్నర్,న్యాస్ తో చర్చించి ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

ప్రపంచంలోని కఠినమైన యాత్రలలో బాబా అమర్‌నాథ్ యాత్ర ఒకటి. దీని గొప్ప తనాన్ని, మార్గములోని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖర్జీ సమితి కొన్ని ఆదేశాలు ఇచ్చింది. తర్వాత జమ్మూ-కాశ్మీరు హైకోర్టు న్యాయమూర్తి ప్రమోద్ కోహలి 2005 లో ఒక కీలకమైన తీర్పు ఇచ్చారు. అమర్‌నాథ్ యాత్ర వ్యవస్థితంగా కొనసాగాలని, భవిష్యత్తులో మళ్ళీ ఎలాంటి వివాదాలు

తలెత్తకూడదు. అందుకై ముఖర్జీ కమిటీ మరియు హైకోర్టు నిర్ణయం ప్రకారం క్రింద వ్రాయబడిన అంశాలు గవర్నర్ ద్వారాజరగాలి.

బాబా అమరనాథుని ఏటా నాలుగునుండి అయిదు లక్షలమంది దర్శించుకుంటున్నారు. పైన పేర్కొన్న ఇద్దరు ప్రముఖులు వెలిబుచ్చిన నిర్ణయంప్రకారం యాత్ర కనీసం రెండు నెలలుండాలి. జేష్ఠపౌర్ణమి నుండి యాత్ర ప్రారంభిచాలన్న పరంపరను బోర్డు స్వీకరించింది. భవిష్యత్తులో ఈ రెండు విషయాలపట్ల బోర్డు మరియు మరే ఇతర సంస్థయైనా వివాదం లేవనెత్తకూడదు.

భారత్‌లోని అన్ని ధార్మిక సంస్థలకు, కార్యాలయాలు ఉన్నాయి. కేవలం అమర్‌నాథ్ శ్రేయిన్ బోర్డుకు మాత్రమే ఎలాంటి కార్యాలయం లేదు. అందువలన అమర్‌నాథ్ బోర్డు కొరకు పహాల్ గావ్ లేదా శ్రీనగర్‌లో కార్యాలయానికై భూమిని కేటాయించాలి.

ఈ యాత్ర బేస్ క్యాంపు జమ్మూ – కాశ్మీరు రాష్ట్రంయొక్క పర్యాటక విభాగంలో అంతర్గతంగా ఉంటుంది. ఈ బేస్ క్యాంపు బోర్డు ఆధీనంలోనే ఉండాలి.

- యాత్రికుల నివాసం లేదా ఇతర అవసరాలకై యాత్రా మార్గంలో ధర్మశాలలు మరియు విశ్రామ గృహాలను నిర్మాణం చేయాలి.
- బాల్‌టాల్ అలాగే పెహల్‌గామ్ యాత్రా మార్గాలను "అమర్‌నాథ్ క్షేత్రంగా" ప్రకటించాలి.
- రాజకీయ స్వార్థం నుండి పైకి వచ్చి పెహాల్‌గావ్ నుండి కాకుండా యాత్ర బాల్‌టాల్ మార్గం నుండి మొదట ప్రారంభం కావాలి. ఎందుకంటే – ఈ మార్గం తొందరగా తయారు అవుతుంది.
- యాత్రా వ్యవస్థ కై ఆటోలు, బస్సులు, పల్లకీలు, గుఱ్ఱాలు మొదలగు వాటికై బహిరంగ టెండర్లను పిలవాలి. వీటి ధరలను ఇష్టమొచ్చినట్లు నిర్ణయించి యాత్రికులను దోచుకోవడాన్ని నివారించాలి
- పైన పేర్కొన బడిన డిమాండ్ల ఆమోదానికై ముఖర్జీ సమితి మరియు హైకోర్టు న్యాయమూర్తి ప్రమోద్ కొహలీ తమ తీర్పు ఇచ్చారు. హిందూ సమాజ భావాలు మరియు ఈ రెండింటి తీర్పులను గౌరవిస్తూ గవర్నర్ ఈ డిమాండ్లను అంగీకరిస్తారనేది విశ్వహిందూ పరిషత్ విశ్వాసం. ఈ తీర్పు ద్వారా ఈ పవిత్ర యాత్ర ఏర్పాటుకై భవిష్యత్తులో ఎలాంటి వివాదం తలెత్తరాదు. ఒక వేళ ఎవరి ఒత్తిడితోనైనా ఈ డిమాండ్లు అంగీకరించనట్లైతే దేశంలోని యావత్ హిందూ సమాజం గతంలో వలె ఒక్కటై నిలుస్తుంది.

# 4వ తీర్మానం

## హిందూ దేవాలయాలఆస్తులను సంరక్షించాలి
## ఆలయ పరిసరాలలో అన్యమతస్థుల కార్యకలాపాలు నిషేధించాలి.

హిందూ ధర్మానికి, సంస్కృతికి మానవ జీవన వికాసానికి మూల కేంద్రం దేవాలయం. దేవాలయంలో ప్రతి నిత్యం జరుపబడు పూజా, అర్చనాది కార్యక్రమాల వలన ప్రకృతి, ప్రజలు సుఖ-శాంతులతో వర్ధిల్లుతారు. దేవాలయాలలో నిత్యం జరుగు సత్సంగం, హరికథ-ప్రవచనాల మూలకంగా మనుషులు మహనీయులౌతారు. నరులు నారాయణులుగా రూపొందుతారు. అందువల్ల దేవాలయాల పోషణ, సంరక్షణ మన అందరికర్తవ్యం.

కాని నేడు లౌకికవాదం అంటూ జపంచేసే ప్రభుత్వం హిందూధర్మాన్ని, హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నది. మరోవైపు ఎక్కడచూసినా, విద్రోహక శక్తులు నిత్యం దేవాలయాలను విధ్వంసం చేస్తున్నాయి. ఆభరణాల, విగ్రహాలు దొంగ తనానికి గురౌతున్నాయి. గుప్త నిధులున్నాయనే నెపంతో పురాతన ఆలయాలను కూల్చడం, పూజారులను, భక్తులను హత్యచేయడం జరుగుతున్నది.

ప్రభుత్వం దేవాలయాల రక్షణ గురించి ఏ మాత్రం పట్టించుకోవడంలేదు. సెక్యులరిజంపేర అన్ని మతాలు సమానమంటూనే, హిందూ దేవాలయాల ఆస్తులను, ఎండోమెంటు అనే ఆయుధం ద్వారా కొల్లగొట్టాలని చూస్తున్నది. పైగా హిందూ వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నది. హిందూ దేవాలయ భూములను అమ్మిసొమ్ముచేసుకోవాలని భావిస్తున్నది. అక్రమంగా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకొంటున్నది. దేవాలయాలకుభక్తులు, భక్తిశ్రద్ధలతో సమర్పించే కట్న-కానుకలను ప్రభుత్వం బలవంతంగా లాక్కొని ధార్మికేతర పనులకు వినియోగిస్తున్నది. కాని ఇదే ప్రభుత్వం ముస్లింల, క్రైస్తవుల ఆస్తులను, వారి వంశస్థుల నుండి పరంపరగా వస్తున్న సంపద విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోవడం లేదు సరికదా! వారి అవసరాల నిమిత్తం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నది. వారికోరికలన్నీ తీరుస్తున్నది. ఆలయాల భూములను వీరికి కేటాయించడం, ఆలయాలలో ఉద్యోగులుగా నియమించడం, ఆలయాలలో దుకాణాలను కేటాయించడం పనికిమాలిన చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం, క్రైస్తవ చర్చీల్లో, ముస్లింల ప్రార్థనా స్థలాలలో ఇలా చేయగలదా? ఇలా అనునిత్యం ప్రభుత్వం మతవివక్షతను ప్రదర్శించడాన్ని ఇకముందు హిందూ సమాజం ఎంతమాత్రం సహించదు.

1. దేవాలయాల ఆస్తులు కాపాడబడాలన్నా, పూజాది కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలన్నా దేవాలయాల నిర్వహణ బాధ్యత నుండి ప్రభుత్వం వెంటనే వైదొలగాలి.
2. వీలైనంత తొందరగా ప్రభుత్వం ఎండోమెంటును రద్దుచేయాలి. దేవాలయ నిర్వహణ బాధ్యతను స్థానిక భక్తమండళ్ళకు అప్పగించాలి.

3. దేవాలయాల రక్షణకు కఠిన చట్టాలు తయారు చేయాలి.

4. ఆలయాల్లో ఉన్న హైందవేతర ఉద్యోగులను, వారి హోటల్లను, దుకాణాలను వెంటనే తొలగించాలి.

5. రాష్ట్రంలోని ఆలయ పరిసరాలలో అన్యమత ప్రచారాన్ని, ప్రచార సాహిత్య వితరణను, అమ్మకాన్ని పూర్తిగా నిషేధించాలి. అతిక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలి.

6. ఆలయాల స్థిర, చర ఆస్తులు భగవంతునికే చెందుతాయి. ధర్మప్రచారానికి, ఆలయ నిర్వహణకు తప్ప మరొక పనికి వినియోగించరాదు.

7. ఆలయ భూములు మనపూర్వీకులు ఇచ్చినవైనందున అవి ఆలయనిర్వహణ మొదలగు పనులకు ఉపయోగపడాలి. అమ్మడంగాని, మరోవిధంగా దుర్వినియోగం చేయరాదు.

వీటికి వెంటనే స్పందించి ఒక చట్టాన్ని రూపొందించాలని విశ్వహిందూ పరిషత్ ప్రభుత్వాన్ని కోరుతున్నది.లేనిపక్షంలో ధర్మరక్షణా పోరాటమే శరణ్యముగా నిర్ణయం తీసుకోవలసి వస్తుందని పరిషత్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.